# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 328 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 7 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## హిందీకి మేం వ్యతిరేకం కాదు

**త్రిభాషా సూత్రంపై శివసేన(యూబీటీ)**

**న్యూఢిల్లీ, జులై 6 (నమస్తే ఉదయం)**

ముంబై: దేశవ్యాప్తంగా హిందీ భాష అమలు వివాదంపై శివసేన(యూబీటీ) స్పందించింది. రాజ్‌ఠాక్రేతో ఏకతాటిపైకి వచ్చిన నేపథ్యంలో ఎంపీ సంజయ్ రౌత్ కీలక ప్రకటన చేశారు. ముంబైలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ర్యాలీపై స్పష్టత ఇచ్చారు. 'హిందీకి వ్యతిరేకమంటే వాళ్ల (స్టాలిన్)దృష్టిలో హిందీ మాట్లాడకూడదని, ఇతరులను మాట్లాడనివ్వకూడదని. కానీ మా వైఖరి అది కాదు. ప్రాథమిక విద్యా బోధనలో హిందీని బలవంతంగా రుద్దడానికి మాత్రమే మేం వ్యతిరేకం. మా పోరాటం పరిమితం' అని తెలిపారు.

## బ్రిక్స్ సదస్సులో
# ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం



**20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు**

**ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు**

**ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్**

**గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం**

**మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా**

**న్యూఢిల్లీ, జులై 6 (నమస్తే ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరి పోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

### నెట్‌వర్క్ లేని ఫోన్ల వంటివి...!

సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. "20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం" అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. "సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల" వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.

### 80 ఏళ్లుగా అప్‌డేట్ లేని వ్యవస్థలు

ప్రతి వారం కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ, బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకులు వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల ..మిగతా 2లో

## రాష్ట్రంలో తీవ్రమైన
# యూరియా కొరత

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

**బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్**

**యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ**

**కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం**



**హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ. 266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం ..మిగతా 2లో



## ఇంగ్లండ్‌పై భారత్
# చారిత్రక విజయం!

**ఎడ్జ్‌బాస్టన్‌లో 58 ఏళ్ల నిరీక్షణకు తెర..**

**రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన టీమిండియా**

**రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలతో కదం తొక్కిన కెప్టెన్ గిల్**

**రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లతో చెలరేగిన పేసర్ ఆకాశ్ దీప్**



2

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర మాదే



**ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**

**ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి**

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ**


**మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మధిరలో, జులై 6 (నమస్తే ఉదయం)**

పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ..మిగతా 2లో

# వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**



అలంపూర్ శ్రీజోగుళాంబ అమ్మవారి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



నదీఅగ్రహారంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు



గద్వాలలోని శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం



ఉత్తనూరులోని ధన్వంతరి శ్రీలక్ష్మీ వెంకటేశ్వర్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గద్వాల ప్రతినిధి, జూలై6 (నమస్తే ఉదయం) తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం జిల్లాలోని ప్రసిద్ధ ఆలయాల్లో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ప్రసిద్ధ ఆలయాలను వేకువజామునుంచే భక్తులు సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు. ఆలంపూర్ శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, బీచుపల్లి శ్రీఅంజనేయ స్వామి ఆలయం, మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఆలయం, వెంకటాపురులోని పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయం, అయిజ మండలం ఉత్తనూర్ గ్రామంలో వెలసిన ధన్వంతరి శ్రీ వేంకటేశ్వర స్వామి తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా గోవిందనామస్మరణతో ఆలయా ప్రాంగణాలు మార్మోగింది. అదే విధంగా జిల్లా కేంద్రంలోని శ్రీభూలక్ష్మీ చెన్న కేశవ స్వామి, నదీఅగ్రహారంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునుంచే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి గంధాభిషేకం, తులసీ అర్చన ,విష్ణు సహస్ర నామావళి పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా కొందరు ఉపవాసదీక్ష పాటించారు.

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపా రు. ఏడాది పొడవునా ఉ ండే 24 ఏకాదశుల్లో ఆషాఢ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశిగా పరిగణిస్తారని, 15రోజులకు పండుగలు వస్తుంటాయన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పర్వదినాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రూ.4,215 కోట్ల స్కాం

హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.4,215 కోట్ల ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ యాప్ స్కామ్‌లో తెలంగాణ సీఐడీ అధికారులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ఫాల్కన్ గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ఆర్యన్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. పంజాబ్‌లోని భటిండాలో జులై 4న అతడిని అదుపులోకి తీసుకున్న ప్రత్యేక బృందం, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఆదివారం హైదరాబాద్‌కు తరలించింది. అనంతరం నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐడీ అదనపు డీజీ చారు సిన్హా వెల్లడించారు.

### మోసం చేసిందిలా...!

క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 'ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్' పేరుతో ఒక మొబైల్ అప్లికేషన్‌ను సృష్టించింది. ప్రముఖ బహుళజాతి కంపెనీల (%వీచీజ%) పేరుతో నకిలీ డీల్స్ సృష్టించి, స్వల్పకాలిక పెట్టుబడులపై అధిక వడ్డీ ఇస్తామంటూ సోషల్ మీడియా, టెలీకాలర్ల ద్వారా విపరీతంగా ప్రచారం చేశారు. దీనిని నమ్మిన అమాయక ప్రజల నుంచి భారీగా డిపాజిట్లు సేకరించారు. ఈ స్కామ్ ద్వారా నిందితులు దేశవ్యాప్తంగా 7,056 మంది నుంచి సుమారు రూ.4,215 కోట్లు వసూలు చేశారు. వీరిలో 4,065 మంది బాధితులు రూ.792 కోట్లు నష్టపోయినట్లు సీఐడీ విచారణలో తేలింది. బాధితుల ఫిర్యాదుల మేరకు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదు కాగా, వాటిని తదుపరి దర్యాప్తు కోసం సీఐడీకి బదిలీ చేశారు. ఈ సంస్థపై దేశవ్యాప్తంగా మరో ఎనిమిది కేసులు నమోదయ్యాయి.



## తిరుమల భక్తులకు
# టీటీడీ తీపి కబురు

**మాతృశ్రీ అన్నప్రసాద కేంద్రంలో ఇక రాత్రిళ్లు కూడా వడలు**

**మధ్యాహ్నంతో పాటు రాత్రి భోజనంలోనూ వడ్డనకు ఏర్పాట్లు**

**ప్రతిరోజూ 75 వేల వడల తయారీకి సన్నాహాలు**

**ఉదయం 11 నుంచి రాత్రి 10 వరకు వడల పంపిణీ**

**టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారిక ప్రకటన**

తిరుమల, జులై 6 (నమస్తే ఉదయం)

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఓ శుభవార్త అందించింది. ఇప్పటివరకు కేవలం మధ్యాహ్న భోజనంలో మాత్రమే అందిస్తున్న వడలను ఇకపై రాత్రి భోజన సమయంలో కూడా వడ్డించాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందించే భోజనంలో ఈ కొత్త మార్పును అమలు చేయనున్నారు. భక్తుల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, వారికి మరింత సంతృప్తికరమైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా భక్తులకు వేడివేడి వడలను అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నిర్ణయం అమలు కోసం ప్రతిరోజూ సుమారు 70 వేల నుంచి 75 వేల వడలను ప్రత్యేకంగా తయారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రుచికరమైన, నాణ్యమైన వడలను భక్తులకు అందించేందుకు క్యాటరింగ్ విభాగం అన్ని చర్యలు తీసుకుంటోందని ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. ఇవాళ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో బీఆర్ నాయుడు స్వయంగా భక్తులకు వడలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, డిప్యూటీ ఈవో రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఇన్ని ఇళ్లు ఇచ్చిన
# చరిత్ర మాదే

మొదటి పేజీ తరువాయి...

ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## రాష్ట్రంలో తీవ్రమైన
# యూరియా కొరత

మొదటి పేజీ తరువాయి...

చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు.

మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## దలైలామా భారత్‌లో ఉండడం
# మా అదృష్టం

**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ, జులై 6 (నమస్తే ఉదయం)



టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. 'ఆర్యభూమి'గా భావించే మన దేశంలో ఆయన ఉండటం మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు.

తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ.. ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. నా మేరకు జీవులకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం" అని తెలిపారు. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటి శక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## కుంగిన బ్యారేజీల్లో నీళ్లు
# ఎత్తిపోయాలా?

హైదరాబాద్, జులై 6 (నమస్తే ఉదయం)

మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. "కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా? అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

## ఇంగ్లండ్‌పై భారత్ చారిత్రక విజయం!

బర్మింగ్‌హామ్, జులై 6 (నమస్తే ఉదయం)

పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరిగే బంతులతో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి 58 ఏళ్ల నిరీక్షణకు ఘనంగా తెరదించింది. ఈ మైదానంలో టెస్టు గెలవలేదన్న అపప్రదను టీమిండియా చెరిపేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్‌కు ఇదే మొట్టమొదటి విజయం కావడం విశేషం. గత 58 ఏళ్లుగా ఈ గడ్డపై గెలుపు కోసం ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఈ విజయంతో తెరపడింది. ఈ సిరీస్‌లో తొలి టెస్టులో ఓటమి పాలైన భారత్, ఈ గెలుపుతో బలంగా పుంజుకుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లండ్, భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. ముఖ్యంగా యువ పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లీష్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తమ్మీద ఆకాశ్ దీప్ ఈ మ్యాచ్ లో 10 వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్ దీప్ తొలి ఇన్నింగ్స్ లో 4 వికెట్లు తీయడం తెలిసిందే. ఇంగ్లండ్ జట్టులో వికెట్ కీపర్ జేమీ స్మిత్ (88) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఆ జట్టు 68.1 ఓవర్లలో 271 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ ఆద్యంతం భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269) డబుల్ సెంచరీతో పాటు రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ (158), జేమీ స్మిత్ (184) శతకాలతో పోరాడినప్పటికీ, మహ్మద్ సిరాజ్ (6/70) విజృంభణతో 407 పరుగులకు పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగుల ఆధిక్యం సాధించిన భారత్, రెండో ఇన్నింగ్స్‌ను 427/6 వద్ద డిక్లేర్ చేసింది. ఈ ఇన్నింగ్స్‌లోనూ కెప్టెన్ గిల్ (161) అద్భుత శతకంతో కదం తొక్కగా, పంత్ (65), జడేజా (69లి) రాణించారు. బౌలింగ్‌లో ఆకాశ్ దీప్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు, సిరాజ్ 7 వికెట్లతో సత్తా చాటారు. తొలి టెస్టు ఓటమి తర్వాత, కీలక బౌలర్ బుమ్రా లేకుండానే ఇంతటి చారిత్రక విజయం సాధించడం గిల్ సేన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇక కెప్టెన్ గా గిల్ కు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఇరు జట్ల మధ్య మూడో టెస్టు జులై 10 నుంచి లండన్ లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో జరగనుంది.

# బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం

న్యూఢిల్లీ, జులై 6 (నమస్తే ఉదయం)

బ్రిక్స్ దేశాల 17వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఒక అపూర్వ, ఆధ్యాత్మిక స్వాగతం లభించింది. రియో డి జనీరో నగరంలో విమానం దిగిన ప్రధానికి, స్థానిక సంగీత కళాకారులు 'ఓం గం గణపతయే నమః' అనే సంస్కృత గణేశ మంత్రాన్ని ఆలపించి ఘనంగా స్వాగతం పలికారు.

భారతీయ సంప్రదాయ సంగీతానికి బ్రెజిల్ సంగీత శైలిని జోడించి, అక్కడి గాయనీగాయకులు ఈ మంత్రాన్ని అద్భుతంగా ఆలపించారు. ఈ ప్రదర్శనను చూసి ప్రధాని మోదీ ఎంతో ముగ్ధులయ్యారు. ఆయన చేతులు జోడించి, చిరునవ్వుతో నిలుచుండిపోయారు. ఈ ఆధ్యాత్మిక స్వాగతం భారత సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరిస్తోందో తెలియజేసింది. కార్యక్రమం ముగిశాక, ప్రధాని మోదీ స్వయంగా ఆ కళాకారులను కలిసి అభినందించారు. ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మా ప్రదర్శనను ఇంతగా ఆస్వాదించడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా కలవడం ఎప్పటికీ మరిచిపోలేం" అని కళాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

ప్రధాని మోదీ బ్రెజిల్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఆయన అర్జెంటీనా నుంచి ఇక్కడికి చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ సదస్సు అనంతరం, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా ఆహ్వానం మేరకు రాజధాని బ్రసీలియాలో పర్యటిస్తానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు కూడా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.



## బ్రిక్స్ సదస్సులో
## ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం

మొదటి పేజీ తరువాయి...

నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమం



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, జూలై 6(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ నుంచి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు. అటవీ శాఖ, హెచ్ ఎం డీ ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో పాటు అటవీ సంపద ప్రేమికులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో కొన్ని దశాబ్దాలుగా వాతావరణానికి ముప్పు కలిగించే సుబాబుల్, యూకలిప్టస్ లాంటి అప్రయోజన చెట్లను తొలగించి వాటి స్థానంలో తెలంగాణలో ఉన్న అరుదైన అటవీ జాతి మొక్కలతో పాటు సాంప్రదాయ అటవీ జాతి పండ్ల చెట్లను పెద్ద ఎత్తున క్యాంపస్ లో పెంచే కార్యక్రమాన్ని హెచ్.ఎం.డి.ఎ వారు దత్తత తీసుకొని పచ్చదనాన్ని పెంపొందిచాలని నిర్ణయించారన్నారు . ఈ నేపథ్యంలోనే ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలో ప్రాపరంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఇందులో భాగంగా తెలంగాణ అటవీ ప్రాంతాలలో అరుదుగా లభించే అటవీ మొక్కలైన జిట్రేగి, బండారు, సోమి, కరక, తాని, ఏగిస, బట్టకడిమ, బుడ్డదరిమి మరియు పూసుగు మొదలగు వాటిని నాటే కార్యక్రమం చేపడుతున్నారన్నారు . విశ్వవిద్యాలయంలో పచ్చదనం అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా కొన్ని దశాబ్దాల క్రితం నాటిన సర్యావరణానికి హాని కలిగించే సుబాబుల్, యూకలిప్టస్ చెట్లను తీసే కార్యక్రమాన్ని ఐ.టి.సి సంస్థవారికి వేలం ద్వారా అప్పగించి, భూగర్భ జలాల కాలుష్యం, విశ్వవిద్యాలయం లోని భూములకు నష్టాన్ని కలిగించే చెట్లను తొలగించే కార్యక్రమం గత నెల రోజులుగా చేపడుతున్నారన్నారు.

**అపోహలను నమ్మొద్దు - వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగే వనమహోరీత్సవ కార్యక్రమంపై కొందరు అసత్యాలను , అవాస్తవాలను కొన్ని సోషల్ మీడియాల వేధికగా ప్రచారం చేస్తున్నారని, ఇవి పూర్తిగా అవాస్తవం అని, ఇలాంటి అసత్యాల ప్రచార ప్రభావానికి ఎవరూ లోను కాకూడదని ప్రజలకు, యువతకు, మరియు అటవీ సంపద ప్రేమికులకు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ విజ్ఞప్తి చేశారు . విశ్వవిద్యాలయంలో ఒకప్పుడు ఎంతో వైభవంగా ఉన్న బోటానికల్ గార్డెన్ గత 15 సం.ఎ నుండి నిరాదరణకు గరికావడం, సుబాబుల్ , యూకలిప్టస్ లాంటి వాతావరణానికి దుష్ప్రభావాలు కలిగించే చెట్లు ఉ ండడం వలన మూసివేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఉన్న సుబాబుల్, యూకలిప్టస్ చెట్లను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో ప్రయోజనకరమైన సాంప్రదాయ పండ్ల మొక్కలను, ఇతర అటవీ జాతి మొక్కలను నాటి పెంచే కార్యక్రమాన్ని హెచ్.ఎం.డి.ఎ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సుబాబుల్, యూకలిప్టస్ చెట్లను తొలగించే పనులను చేపట్టామని దీనిపై వచ్చే ఎలాంటి అపోహలను ప్రజలు నమ్మొద్దని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎం గోవర్ధన్, విద్యార్థి సంఘం నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎలాంటి గొడవలు లేవు

**వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**



బుద్వేల్, జూలై 6 (నమస్తే ఉదయం): వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హెచ్ఎండిఏ, అటవీశాఖ సహకారంతో 150 ఎకరాలలో 30 అరుదైన వృక్ష జాతుల మొక్కలను నాటనున్నట్లు వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రశాంత నిలయమని ఇక్కడ ఎలాంటి గొడవలు జరగడానికి ఆస్కారం లేకుండా వర్సిటీని ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు . వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చెట్లను నరికి వేస్తున్నారని కొందరు విద్యార్థులు చెప్పడం సరికాదన్నారు. ఇదే విషయం ఆయన ఆదివారం అధికారులు విద్యార్థులు ఉద్యోగులతో కలిసి బొటానికల్ గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు సమాచారం లేకనే ఆ విధంగా మాట్లాడారని తెలిపారు. విద్యార్థులకు విషయం గురించి వివరించిన తర్వాత వారు కూడా మాకు సహకరించి వన మహోత్సవానికి ముందుకు వచ్చారన్నారు. 10 సంవత్సరాలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్ ను పట్టించుకోలేదని, బొటానికల్ గార్డెన్ తో పాటు ఖాళీ ప్రదేశాలలో ఉన్న మూడువేల సుబాబుల్ చెట్లను, 550 యూక లిప్టస్ చెట్లను , సర్కారు తుమ్మ చెట్లను తొలగిస్తున్నామని, వాటిని కూడా అటవీశాఖ సహకారంతో, ఐటీసీ కంపెనీ భాగస్వామ్యంతో చేపడుతున్నామన్నారు. అటవీశాఖ 30 అరుదైన జాతుల వృక్షాలను వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో నాటనున్నట్లు తెలిపారు. వాతావరణాన్ని కాపాడుకోవడమే వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యపాత్ర అన్నారు అందుకోసమే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో 1.25 లక్షల మందికి చెట్లను పెంచడంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**ఒక్క అంగుళం భూమిని కూడా ఇతరులకు ఇవ్వకుండా చూసుకుంటాం :**

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక్క అంగుళం భూమిని కూడా ఇతరులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయం విశ్వవిద్యాలయం భూముల చుట్టూరా భారీ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు.

**గతంలో ఇచ్చిన లీజులపై పునసమీక్షిస్తాం : వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య :**

గతంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అదికారులు ఇతర ప్రైవేటు సంస్థలకు లీజు కు ఇచ్చిన భూముల విషయంలో పునం సమీక్షిస్తామని జానయ్య తెలిపారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**ఉద్యోగ సంఘం నేత యాదయ్య**



మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత యాదయ్య

మహేశ్వరం, జూలై 6(నమస్తే ఉదయం) అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు యాదయ్య కొనియాడారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కొల్లూరుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మంద యాదయ్య, సభ్యులు ఆనంద్ కుమార్, శ్రీరాములు, కన్నయ్య, విజయ్, జనార్ధన్, అంజయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



కూకట్‌పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం) దేశ ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు కొనియాడదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగజీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధు గౌడ్, యుగేందర్ ,ప్రసన్న కుమార్, రామ్మోహన్ రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి, తదితరులు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళులు

బుద్వేల్, జూలై 6(నమస్తే ఉదయం): భారత మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆయన విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనను బాబూజీ అని కూడా పిలుస్తారని గుర్తు చేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తి ఆయన అని కొనియాడారు. 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు .అట్టడుగు పేదలకోసం పార్లమెంట్ లో చట్టాలను అమలుచేసి వాటి ఫలాలు అందరికి అందే విందంగా బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. ఆయనను స్మరించుకుంటూ మహనీయుల జయంతి కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యలో రాజేంద్రనగర్ సర్కిల్ ఈ కార్యక్రమాలు జరిగాయి. కారిక్రమానికి ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ , ప్రత్యేక అతిధిగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , బీ.ఆర్.ఎస్ పార్ట్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్ , కోరని దయానంద్ , పలుగుచెరువు మహేష్, ధనుంజయ్, పొన్నమోని మల్లేష్ యాదవ్, కొలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి,నోముల రాము యాదవ్, డాక్టర్ శ్రీరాములు,పోయిల మోహన్ రావు, పోతురాజు యాదయ్య మాదిగ, నానగారి రాంచందర్ మాదిగ, బూదేవి, అరుణ రెడ్డి, సరితా మహేష్,గోల్కొండ రాజు కుమార్, యాదయ్య, బాబురావు,ఎడ్లకాడి చంద్రశేకర్, గౌతమ్,జనార్దన్,సుమన్, చిరంజీవి,ఆదిరాల శ్రీనివాస్, రవి కుమార్,మంత్రి చంద్రశేఖర్, వీర్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు



ఆరాంఘర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తదితరులు

## యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలి

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



కూకట్‌పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం) యువత విధితో పాటు క్రీడారంగంలో కూడా రాణించి భారతదేశానికి వన్నె తీసుకురావాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి యువతకు ఆదివారం క్రీడా సామాగ్రిని అందజేశారు.అనంతరం జనంపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందని, ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్, సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నాయకులు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

రాజేంద్రనగర్, జూలై 6(నమస్తే ఉదయం) భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశాల కోసం ముందుకు సాగాలని వివిధ పార్టీల నాయకులు అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తాలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు కోలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారి, పలుగు చెరువు మహేష్, ఏ సూర్యం, గోల్కొండ యాదయ్య,పచ్చ శ్రీనివాసులు, కె. డేవిడ్, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, వెంకటేష్, మోహన్, చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, జూలై 6 (నమస్తే ఉదయం) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగామహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ ఆధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో బి.జె.ఆర్(ఆరంఘర్) ఎక్స్‌రోడ్‌లో బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని,బీఆర్ఎస్ పార్టీ మైలార్దేవ్‌పల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మైలార్దేవ్‌పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వేంకటేష్ మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ...సమానత్వం కోసం పోరాడిన మహానేతకు అందరు హృదయపూర్వకంగా ఘన నివాళ్ళు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిన్న వయసులోనే అపూర్వమైన స్థానం దక్కించుకున్న నాయకుడన్నారు. విద్య,ఉద్యోగాల్లో దళితులకు హక్కులు కల్పించేందుకు సమరశీలుడిగా నిలిచారన్నారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలకపాత్ర పోషించారన్నారు. అఖిల భారత వెనుకబడిన తరగతుల సంఘ స్థాపకుడిగా, వ్యవసాయ మంత్రి,ఉప ప్రధాని హోదాలో దేశానికి అమూల్యమైన సేవలందించారని కొనియాడారు, పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ ,సోమ శ్రీనివాస్ గుప్త,గుమ్మడి కుమార్ ఈర్ల ప్రవీణ్ , దుర్గేష్ ,జగదీష్ సునీల్, వెంకటరమణ, భాస్కర్, మహిళా నాయకురాళ్ళు సరిత భూదేవి ,అరుణ రెడ్డి,, నాయకులు ఈశ్వర్ నేత, యేశాల వెంకటేష్, మహేష్ ,శకర్,జగన్ ,యాదగిరి ,అశోక్,, పోతారాజ్ రమేష్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూలై 6 (నమస్తే ఉదయం):సోమవారం ఉదయం రాజేంద్రనగర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో జరుగనున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కోరారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్రనగర్ నుంచి ప్రారంభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఆదివారం ఆయన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ0 వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య , పోలీసు ఉన్నతాదికారులు, అటవీ శాఖ అధికారులు , రెవెన్యూ అధికారులతో కలిసి పర్యవేక్షించచారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.



బుద్వేల్ లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు




లక్ష్మిగూడ వాంబే కాలనిలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి, బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సూరెడ్డి వినయ్ రెడ్డి తదితరులు

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్



రాజేంద్రనగర్, జూలై 6(నమస్తే ఉదయం) భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ఎన్ పీపీటి ఐ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... శ్యాంప్రసాద్ ముఖర్జీ, (1901, జూలై 6) ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడన్నారు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడన్నారు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడన్నారు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత లోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడు. స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశాడు. 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబరు 21, 1951 న జనసంఘ్ పార్టీని స్థాపించి, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మే 23, 1953 న మరణించేవరకు కొనసాగినాడు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ నిర్వహించిన పదవులు
జనసంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షుడు
కోల్‌కత విశ్వవిద్యాలయం మాజీ కులపతి
మాజీ కేంద్ర మంత్రి.

ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సత్యనారాయణ ముదిరాజ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులుకోరాని సదానంద్, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి, పార్టీ నాయకులు హరికిషన్ జి,సోల్కరెడ్డి,కోరానిక్రాంతి,బాబూరావు,బండారిబాలకృష్ణ ,పద్మావతి, మల్లేష్, వెంకటేష్, తిరుమల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,రవికాంత్,వేణుగోపాల్,విజయ్ యాదవ్,కవిత,రాజశేఖర్ రెడ్డి,పవన్ , నాయకులు పాల్గొన్నారు.




# 10 గంటల పని దినాల ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు డిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై6(నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివోఏ ల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం నాడు 8 గంటల నుండి 10 గంటలకు పని దినాలను పెంచుతూ జీవో ను జారీ చేసిందని అన్నారు. ప్రస్తుత కార్మిక చట్టాల ప్రకారం ఒక కార్మికుడు రోజులో 8 గంటలు మాత్రమే పని చేయాలని, వారానికి 48 గంటలకు మించకూడదన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రములో కార్మిక సంఘాలతో కనీసం చర్చించకుండా ఏక పక్షంగా ప్రభుత్వం పని గంటలను పెంచుతూ జారీ చేసిన జీవోను తాము తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని అన్నారు. పని గంటల పెంపు వల్ల కార్మికులు ఉపాధి కోల్పోతారని నిరుద్యోగం పెరిగి దేశం ఆర్థిక సంక్షోభం వైపు మల్లే అవకాశం ఉందని అన్నారు. బీజేపీ అయిన, కాంగ్రెస్ అయిన కార్మికులను దోచుకొనే విధానాలలో తేడాలు ఉండవని మరోసారి రుజువు అయిందని అన్నారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కాంగ్రెస్ అనుబంధ సంఘమైన %×ఛీుఖజ% కూడ భాగస్వామ్యం ఉందని, కానీ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కార్మికుల గురించి కనీసమైన ఆలోచించకుండా పని గంటలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జోగులాంబ గద్వాల జిల్లాలోని వివోఏలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ ఐకేపీ వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలు అమలులో ఉంటేనే యాజమాన్యాల నిర్లక్ష్య విధానాల వల్ల సిగాచి వంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఉన్న చట్టాలను రద్దు చేస్తే ఇక తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చట్టాల సవరణ వల్ల తాము సంఘటితం అయ్యే శక్తిని కోల్పోతామని, పాలకులు తమ హక్కులను అణచి వేస్తారని అన్నారు. ఈ సమావేశంలో వీఓఏ ల గద్వాల మండల అధ్యక్షులు తిమ్మప్ప, గౌరవ అధ్యక్షులు వెంకటరామయ్య, వీఓఏ లు జయన్న, లక్ష్మన్న, తిరుమలేష్, జావెద్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఏ ఫలితాల్లో ప్రతిభ చాటిన

# గద్వాల జిల్లా వాసి పి అభిషేక్ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై6 (నమస్తే ఉదయం) చార్టెడ్ అకౌంట్ ఫలితాల్లో గద్వాల జిల్లా వాసి అభిషేక్ రెడ్డి ప్రతిభ చాటాలు. కేటి దొడ్డి మండలం ఇరికించాడు గ్రామానికి చెందిన పి జనార్దన్ రెడ్డి కుమారుడుపి అభిషేక్ రెడ్డి ఆదివారం విడుదలైన సీఏ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు . సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన జనార్దన్ రెడ్డి, కవితల కుమారుడు అభిషేక్ రెడ్డి సిఏ ఫలితాల్లో ప్రతిభ చాటడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అభిషేక్ రెడ్డి సోదరుడు చరణ్ రెడ్డి లండన్ లో ఎంఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించారు. అభిషేక్ రెడ్డిని బంధువులు,సన్నిహితులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశివేడుకలు



కూకట్‌పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రేత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, అర్చకులు గంగాధర్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా బస్తీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ పేర్ని. ధర్మారావు, అధ్యక్షులు ఏ.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాపోలు తిరుపతిరెడ్డి, కోశాధికారి పి శంకర్ రెడ్డి, మల్లికార్జు, వెంకటేశ్వర రెడ్డి, జె. వెంకట్ రెడ్డి, డి.తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు , సురేందర్ రెడ్డి, కే.మహేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి భారతరత్న ప్రకటించాలి

## కొత్తకోటలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన నాయకులు



కొత్తకోట, జూలై 6() భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలని కొత్తకోట మండలానికి చెందిన దళిత సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ ...ఆయన భారత ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించాడని ఆహార సంక్షోభాన్ని నివారించుటకై హరిత విప్లవానికి నాంది పలికాడని అందుకోసం మహనీయునికి భారతరత్న ప్రకటించాలన్నారు.. కార్యక్రమం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ వ్యవస్థాపక అధ్యక్షులు జే సుభాష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ భరత్ భూషణ్,శీనన్న, మెషేక్, అయ్యన్న ఇజ్రాయిల్, రాములు యాదవ్, సంతోష్ కుమార్ ., వినోద్ కుమార్, యాలప్ప . వినోద్ . నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైభవంగా తొలి ఏకాదశి పర్వదినం

## మహామృత్యుంజయ లింగానికి అభిషేకం పూజలు



కొత్త కోట,జూలై6(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీకోటిలింగేశ్వరదత్త దేవస్థానములో మహామృత్యుంజయ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాలతో భస్మ గంధ కుంకుమ జలాలతో అభిషేకం జరిపి ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులు శ్రీకోటిలింగేశ్వరస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసుకొన్నారు. భక్తులకు ఆలయకమిటీ తీర్థప్రసాదాలు అందచేశారు.



# ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

## మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, జూలై 6 (నమస్తే ఉదయం) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భాజపా కార్యాలయంలో ఆపార్టీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టి కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు హాజరై ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ప్రముఖ భారతీయ రాజకీయ నాయకుడు, న్యాయవాది, విద్యావేత్త డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న జన్మించారు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరు. భారతదేశ స్వాతంత్ర్యం పోరాటం కోసం వివిధ రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలున్నవారంతా కాంగ్రెస్ గొడుగు కిందికి వచ్చి పోరాటం చేశారు. కానీ స్వాతంత్ర్యం తరువాత దేశంలో రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయం కావాలనే చర్చ దేశవ్యాప్తంగా మొదలైంది. సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమైక్యత రాజకీయ భావజాలం కోసం భారతదేశం ఆసక్తిగా చూస్తోంది. చివరికి ఆయనతోనే జనసంఘ్ ఏర్పడటానికి దారితీసింది. ఒకే దేశం ఒకే జండా నినాదంతో అఖండ భారతావని కోసం నినదించిన భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖర్జీ త్యాగాలు దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌ను రద్దు చేసి పూర్తిచేశాడని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా సందీప్ మిశ్రా, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి ఆర్ రమేష్, రవికుమార్, బాల్ నారాయణ, జగదీశ్ చారి, మల్లేష్, ఉదయ్ కుమార్, అశోక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పేదల పక్షాన నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై5 (నమస్తే ఉదయం) జిల్లా ముదిరాజ్(తెలుగు) మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల మండలం జిల్లెడబండ గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు కబీర్‌దాస్ నరసింహులు మాట్లాడుతూ.. అత్యంత ధీరునిగా, సాహసవంతునిగా ఎదిగిన సాయన్న చిన్ననాటి నుంచి అన్యాయాలను ఎదిరించి, పేదల పక్షాన నిలబడ్డాడని కొనియాడారు. అంతేకాకుండా ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు ఎదురు తిరిగి అక్రమంగా దోచుకున్న ధాన్యాన్ని, ధనాన్ని తన దగ్గర దాచుకోకుండా పేదలకు పంచి పెట్టిన వీరుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, పండుగ సాయన్న జయంతి,వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తాలూకా అధ్యక్షులు టీఎన్ఆర్ జగదీష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నర్సింహులు,గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు, జిల్లెడ బండ,మాజీ సర్పంచ్ మద్దిలేటి,కె.కె భాయి,చాపల చిన్న,గుడిపాడు రమేష్,గద్వాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నరసింహులు,గద్వాల్ పట్టణ యువజన అధ్యక్షులు రఘు, పరుశరాముడు,రవి, రాము,చిన్న హనుమంతు,ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత అన్నదానం కోసం విరాళం అందజేత

గద్వాల జిల్లా(కేటిదొడ్డి) కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదానం కోసం పాతపాలెం గ్రామానికి చెందిన పి.శ్యామ్ రెడ్డి 50 వేల రూపాయలు ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతకు స్వామివారి దర్శనం కల్పించి, ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



# మునిస్వామి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

## మిత్రుడు వినోద్ సమక్షంలో ఆర్థిక సాయం చేసిన తోటి విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 6(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బి మునిస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించుకున్న బి మునిస్వామి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన 2007-08 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఆదివారం రూ. 50 వేల పై చిలుకు సేకరించి ఆర్థిక సహాయాన్ని మునిస్వామి కుటుంబానికి అందజేశారు. భవిష్యత్‌లో కూడ అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు అన్నారు.



డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై6 (నమస్తే ఉదయం)భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం గద్వాలలోని డీకే బంగ్లా లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూ...ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని, ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23న బలిదానం కావడం జరిగిందని తెలిపారు. గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు , జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింలు ,జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారికిరణ్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ, మోహన్ రెడ్డి,వాసు,అశోక్,నరసింహ గౌడ్,రాజు తదితరులు ఉన్నారు..